మినీ కథలు:

అభిమానం

రాచయ్య తమలపాకుల వ్యాపారంలో పెట్టిన పేరు. కొన్ని వందల ఎకరాల ఆకుతోటల యజమాని. మైసూరు సంస్థానములోనేకాక పొరుగు రాష్ట్రాలలో కూడా అతని తమలపాకుల వ్యాపారం ముమ్మరంగా సాగేది. అతనిని అందరూ ఆకుల రాచయ్య అనేవారు. వ్యాపారంలో అతడు లక్షలు ఆర్జించాడు. అతివైభవంగా జీవనం సాగిస్తూ వుండేవాడు. అప్పట్లో భూమి శిస్తు తప్ప ఇతర వాణిజ్య పన్నులు లేవు. మైసూరు పట్టణంలో పాత అగ్రహారం అని

"ఆయన కంటే నేను రెండు ఆకులు ఎక్కువ!"

పిలువబడే ప్రాంతంలో అతనికి రాజ భవనం లాంటి ఇల్లుండేది. ఆయన భార్య మాదమ్మ. శివలింగ, లింగరాజు ఆయన కొడుకులు. ఉన్న ఇద్దరు కూతుళ్ళ కూ వైభవంగా పెళ్ళిచేశాడు.

మైసూరు మహారాజు ప్రతి రోజూ నాలుగు గుర్రాల బగ్గీలో కూర్చొని సాయంకాలము నగర విహారం వెళ్ళేవారు. ఆ కాలంలో మోటారుకార్లు అంతగా వుండేవి కావు. సంపన్నులుకూడా గుర్రబ్బండ్లలో వెళ్ళేవారు. రాచయ్యకూడా సాయంత్రం పూట రెండు గుర్రాల బగ్గీలో నగర సంచారం చేసేవాడు. మహారాజుగారి గుర్రబ్బండికి నాలుగు గుర్రాలు పూన్చినపుడు తన గుర్రబ్బండికి ఆరు గుర్రాలు ఎందుకు వుండకూడదు? అంటూ ఒకరోజు మహారాజు ఎదురుగా ఆరు గుర్రాల బగ్గీలో [illegible] రాజాగారి అభిమానం దెబ్బ [illegible] మరుసటిరోజు ఆకుల రాచయ్యను [illegible] పిలిపించి "ఏమయ్యా మాముందే నాలుగుగుర్రాల సవారి చేసేంతటి వాడివా? నీవు చేసిన నేరానికి మూడు దమ్మిడీలు(పైసలు) జరిమానా విధించాం" అన్నారు. రాచయ్య జవాబు చెప్పుకొనే అవకాశం యివ్వకుండా రాజుగారు దర్బారు హాలులో నుంచి లేచి వెళ్ళిపోయారు.

ఆకుల రాచయ్య అహంకారం దెబ్బ తిన్నది. రాజాగారి ఎదుట గుర్రపు బగ్గీలో ప్రయాణం చేయటంలో తప్పేమి లేదు. "ఏమైనాసరే, జరిమానా చెల్లించను" అన్నాడు. దర్బారు నుంచి నోటీసు పంపబడింది. ఏదేమైనా జరిమాన మాత్రం అది మూడు దమ్మిడీలైనా సరే, మూడు వేలైనా సరే చెల్లించను. జరిమానా చెల్లిస్తే మర్యాద వుంటుందా! అన్నాడు. తానేమి తప్పుచేయలేదు అంటూ జరిమానా నసేమిరా చెల్లించనన్నాడు. రాజాగారు రాచయ్యపై కోర్టులో దావా వేశారు.

కేసు విచారణకు చాలా రోజులుపట్టింది. ఆకుల రాచయ్య కొన్నేళ్ళపాటు కోర్టు చుట్టూ తిరిగి తిరిగి వున్న డబ్బంతా నీటి వలె ఖర్చు చేశాడు. తోటలమ్ముకున్నాడు. నగలు, యిల్లు, ఆస్తిపాస్తులన్నిటిని పోగొట్టుకొన్నాడు. కాని తన పట్టు వదలలేదు. జరిమానా చెల్లించలేదు. కొన్నేళ్ళ తర్వాత జరిమానా రద్దు చేయబడిందని విన్న రాచయ్య నిరతికుడై మైసూరు వదిలి ఒక చిన్న పల్లెటూరు చేరాడు. ముతకజుబ్బా నాలుగు మూరల ధోవతి ధరించి చేతికర్ర ఆధారంతో తన తొంభయ్యోయేట పల్లెలో తిరుగుతూ తన గత కాల వైభవాన్ని మననం చేసుకుంటూ వుండేవాడు. ఇది కథ కాదు. జరిగిన సంఘటన.

—జె. లలిత

"ప్రజా సాహిత్యం"

నాలుగైదు సార్లు ఆ యింటి ముందు తచ్చాడిం తరువాత, ఆ యిల్లే అని నిర్ధారించుకొన్నాడు యస్సై రామలింగం. ఆ యింటి తలుపులు మూసి ఉన్నై. బహుశా లోపల గడియపెట్టి ఉండొచ్చు. ఒక కానిస్టేబుల్ తలుపు సందుల్లోంచి చూసి "లైట్ వెలుగుతూనే ఉంది సార్, మేలుకొనే ఉన్నట్టున్నాడు" అన్నాడు. మిగిలిన కానిస్టేబుల్స్ అందరూ గన్స్ బార్ చేసి రెడీగా ఉండగా, హెడ్ కానిస్టేబులు వెళ్ళి తలుపు తట్టాడు.

పదిసార్లు బాదినా తలుపు తీయబడలేదు. లోపల ఏవో వస్తువులు సర్దుతున్న చప్పుడు. ఇక లాభంలేదని తలుపులు తెరవకపోతే పగలకొట్టవలసివస్తుందని హెచ్చరిక చేశాడు యస్సై. వెంటనే తలుపులు తెరుచుకొన్నై. ఆ తలుపు వెనుక ఓ యిరవయ్యేళ్ళ కుర్రాడు. ఎర్రటి నిజాకైన ముఖం చంపటతో తడిసి, ఉదయం పూట మంచు బిందువు లంటుకున్న టమోటా లాగా వుంది. చేతులు కొద్దిగా వణుకుతున్నై. తలుపులు తెరిచీ తెరవగానే నలుగురు కానిస్టేబుల్స్ అతన్ని పట్టుకున్నారు.

"ఏయ్! నీ పేరు సుందరంకదూ!". "అవునండీ". "నువ్వేం చేస్తుంటావ్."

"బియ్యే సెకండియర్ చదువుతున్నానండీ". "అద్సరేలే, ఇంకా ఏం చెస్తుంటావ్?"

"అంటే."

"అంటే అర్థంకాలా ఎందుకవుతుంది. ఒళ్ళు తిమ్మిరి వదిలితేకానీ అర్థంకాదు. నెం. 546 ఆ బీరువా గాలించు" యస్సైగారి ఆర్డరు. "వద్దండీ. అందులో ఏం లేవండీ. నా క్లాసు పుస్తకాలు, తప్ప". అబ్బాయి గుంజుకున్నాడు. "ఆహా, ఏం లేకపోతే నీకెందుకంత భయం' రామలింగం హూంకరించాడు. నెం 546 పుస్తకాలన్నీ వెతుకుతున్నాడు. కావల్సిన పుస్తకం ఒక్కటీ కనిపించలా. "మనకావల్సిన పుస్తకాలేవి లేవుసార్, అన్నీ ఈ పుస్తకాలే చూడండీ!" యస్సై ముందు కొచ్చి, చూశాడు. "ఒక్క ముద్దు- రెండుగుద్దులు," "లవ్ మర్డర్." "రక్తపిశాచి- రాక్షసవాచి" అన్నీ యిలాంటి పేర్లే.

యస్సై కనుమానం వేసింది. "అమ్మాయి సుందరం ఎంత తెలివిగా మోసం చేస్తున్నావ్" అనుకున్నాడు. బీరువా వెనుకాల కూడా వెతికాడు. ప్రజా వ్యతిరేక

సాహిత్యం ఒక్కటి కూడా కనిపించలా. మావో రచనలు లేకపోతే మానె, కనీసం శ్రీశ్రీ పుస్తకాలుకూడా వున్నట్టు లేవు. వున్నట్టుండి యస్సైకి వెరుపు వెరిసింది. మంచంమీద దుప్పటి, బొంత తీసేశాడు. బొంత అడుగున యింకొన్ని పుస్తకాలు. అన్నిటికీ తెల్లకాగితం అట్టలు. కొద్దిగా కుతూహలంగా వంగి చూశాడు యస్సై. అతని ఆశ్చర్యానికి, ఆనందానికి అంతు లేదు. ఆ పుస్తకాలన్నీ తన అభిమాన "శృంగార రచయిత" పాపినీడు రచనలు. యస్సై రామలింగం పాపినీడు రచనలంటే పడి చస్తాడు. చిన్నతనంలో పాపినీడు పుస్తకం మార్కెట్‌లో విడుదలైతే మొదట కొనేది తనే. ఇటీవల పని వత్తిడివల్ల అసలు చదవటమే కుదరటల్లేదు. అతని రచనలు చదువుతుంటే ఒళ్ళు వుడుకెక్కిపోయేది. ఇక్కడవున్న పుస్తకాలలో చాలాభాగం తను చదవనివే. ఒక్కొక్కటి చూడడం మొదలెట్టాడు యస్సై. ఇంతలో తన డ్యూటీ గుర్తొచ్చింది. ఇంక మంచంక్రింద కూడా చూడాలి. మంచంక్రింద కొన్ని ఫొటోలు, అర్ధనగ్న, పూర్తినగ్న చిత్రాలు, వాటి బ్లోఅప్‌లు.... యస్సైగారికి కేసు అర్థమైపోయింది. తనకు కావల్సిన కుర్రాడు యితను కాదు. బహుశా తనకు అందిన సమాచారం తప్పై వుండొచ్చు.

యస్సై కుర్రాడి వంక చూశాడు. "యిదన్న మాట సంగతి" కుర్రాడు తలొంచుకొన్నాడు. అతని ముఖం సిగ్గుతోను, రోషంతోను కందిపోయింది. "మీ రతన్ని వదిలేయండి" యస్సైగారి ఆర్డరుకు కానిస్టేబుల్స్ ఆశ్చర్యపోయారు. "ఆ పుస్తకాలు, ఫొటోలు మొత్తం పట్టుకు రండి" యస్సై వచ్చి సుందరం భుజం తట్టాడు, "ఎంత పేపూ థీరీయేనా. ప్రాక్టికల్స్ ఏమైనా ఉన్నాయా?" ఇల్లదిరి పోయేట్టు పెద్దగా నవ్వాడు రామలింగం.

"ప్రజా వ్యతిరేక సాహిత్యం" దొరక్కపోయినందుకు యస్సై రామలింగానికి కొద్దిగా నిరాశగా వున్నా, "ప్రజా సాహిత్యం" దొరికిన ఆనందంతో హుషారుగా ఈలవేసుకుంటూ బయటకు నడిచాడు. విషయం అర్థంకాక, వెర్రి ముఖం వేసుకొని వాళ్ళవంకే చూస్తూ నిలబడ్డాడు సుందరం.

—పి యస్. శేఖర్

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగి వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొందియున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/-పోస్టేజి అదనం.

MRITYUNJAY SUDHA OWSHADHALAYA.
(A.I) (P.o) Katrisari (Gaya

స్వయం రక్షణ

50 గుళ్ళ ఆటోమాటిక్ పిస్టల్
(లైసెన్సు అవసరంలేదు)
అమెరికన్ మోడల్ కెప్టెన్ జూరో 555

దొంగలు, క్రూర మృగములు మొదలైన వాటినుండి మిమ్ము మీరు రక్షించుకోండి. స్వదేశమైన మెటలితో, నల్ల రంగుతో తయారు చయబడింది. పిక్నిక్, డ్రామా, ప్రయాణాలకు ఉపయోగపడుతుంది. మిరుమిట్లుగొలిపే మంట మరియు పెద్దధ్వనితో అది మిమ్ములను రక్షిస్తుంది. లెదర్ కేసుమరియు 100 గుళ్ళతో ధర రు 60/-పోస్టేజి రు. 7/50 అదనపు ప్రతి 100 ప్రత్యేక గుళ్ళకు రు. 5/- పోస్టేజి ముందుగానే పంపండి

SADHANA TRADERS (AJ)
Bara Bazar, Aligarh-25.

బుణం దొరుకును

రు. 20,000 లేదా ఆపైన భవనములు, భూములు, షాపులు, పరిశ్రమలు, మిల్లు, థియేటర్, ప్రైవేట్ లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓవర్‌డ్రాఫ్ట్‌లు, వగైరాల సెక్యూరిటీపై సులభ వాయిదాలు. న్యాయమైన వడ్డీపై లభించును వ్రాయండి లేదా సంప్రతించండి:—

SUPREME CORPORATION
(BANKERS).
F-15 "EVEREST" 7th FLOOR, NEAR FAMOUS CIN LABORATORY, TARDEO ROAD, BOMBAY-400 034
TELEPHONE : 393126

ఈ సంవత్సరపు బంపర్ ఆఫర్

జూన్ 1978 బహుమతులు గెలుపొందినవారు సత్యనారాయణ్ చౌహాన్ అనూప్‌పూర్ (రాజ్) మరియు మహమ్మద్ జహీద్ బిలాస్‌పూర్

బహుమతులు : వాచ్, కెమెరా, టేప్‌రికార్డర్, రికార్డ్‌ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (ఏదైనా ఒక బహుమతి మా అభీష్టంపై) ఎంట్రి ఫీజు లేదు. కన్సోలేషన్ లేక మూడవ బహుమతి : ఆర్టు సిల్క్ ప్రింటెడ్ చీర 60 రూపాయలకు. ఇది అమ్మకం అభివృద్ధి పథకం.

9	14	7
8	10	12
13	6	11

సహాయమునకు 30

నిబంధనలు : తెల్లకాగితంపై 7 నుండి 15 వరకు అంకెలని ఒక్కమాత్రమే వాడి ఎటుకూడినా మొత్తం 33 వచ్చునట్లుగా వేయవలయును. 2. బహుమతి గెలిచినవారికి పోస్టేజి, ప్యాకింగ్ ఫీజు చెల్లించుటకు వారు చెప్పవర్చబడును. వివాదములు అలీగఢ్ జ్యూరిస్ డిక్షన్‌లోనే. ఎంట్రీలు హిందీ, ఇంగ్లీషులో మాత్రమే పంపాలి

ఆఖరి పోస్టింగ్ తేది : 23-8-78

ATLAS TEXTILES (AJWV-33) P. B. No. 95, Aligarh-202001.